
# చంద్రబాబుకు బెయిల్ మంజూరు

- 29 నుంచి యథావిధిగా కార్యకలాపాలు



హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు సాధారణ బెయిల్ మంజూరుచేసింది. మధ్యంతర బెయిల్ షరతుల ప్రకారం ఈ నెల 28న ఆయన రాజమండ్రి జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. మధ్యంతర బెయిల్ మంజూరు సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని తెలిపింది. 29వ తేదీ నుంచి ఆయన యథావిధిగా తన కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చునని పేర్కొంది. అయితే ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు చంద్రబాబు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. తన వైద్య చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టు జడ్జికి అందజేయాలని ఆదేశించింది. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 16 వరకు వాద ప్రతిపాదనలు జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ ముగించిన హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనతో ఏకభీవిస్తున్నట్టు తెలిపిన హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేస్తున్నట్టు ప్రకటించింది.



# రిపబ్లిక్ డే పరేడ్‌కు 292 మంది క్యాడెట్లు

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : న్యూఢిల్లీలో జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ నుంచి 292 మంది క్యాడెట్లను ఎంపిక చేశామని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ వీఎం రెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ కాలేజీలు, పాఠశాలల నుంచి 164 మంది బాలురు, 128 మంది బాలికలను ఎంపిక చేసినట్టు వెల్లడించారు. హైదరాబాద్ మెహదీపట్నంలోని ఆర్మీ గారిసన్‌లో వీరికి పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. వీరిలో షార్ట్‌లిస్ట్ చేసి 128 మందిని తుది శిక్షణకు ఎంపిక చేసి, డిసెంబర్ 6 నుంచి 25 వరకు మెహదీపట్నం ఆర్టిలరీ సెంటర్‌లో కఠిన శిక్షణ ఇస్తామని వివరించారు. దేశంలోని మొత్తం 17 డైరెక్టరేట్‌లలో తెలంగాణ, ఏపీ జట్టును అగ్రస్థానంలో నిలిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.




# ప్రపంచదేశాలకు ఎన్టీఆర్ స్మారక నాణెం

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): అమెరికా సహా ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఎన్టీఆర్ స్మారక నాణెం సులభంగా అందుబాటులో వచ్చేలా తానా ఒప్పందం చేసుకుందని ఎన్టీఆర్ సెంటినరీ కమిటీ అధ్యక్షుడు టీడీ జనార్దన్ వెల్లడించారు. హైదరాబాద్‌లో తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్, హైదరాబాద్ మింట్ సీజీఎం వీ నరసింహనాయుడు, జాయింట్ డెరెక్టర్ గుండపునీడి శ్రీనివాస్‌తో సోమవారం జనార్దన్ సమావేశమయ్యారు. ఇతర దేశాల్లోని ఎన్టీఆర్ అభిమానుల వినతి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. భారత ప్రభుత్వం ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని విడుదల చేసిన ఎన్టీఆర్ స్మారకనాణేలు ఇప్పటికే 25 వేలకు పైగా అమ్ముడయ్యాయని తెలిపారు. అమెరికాలోని వివిధ నగరాల్లో ఉన్న తెలుగువారు ఎన్టీఆర్ స్మారక నాణెం కావాలని కోరుతున్నారని, వారందరికీ సులభంగా నాణెం లభించడానికి మింట్ అధికారులతో ఒప్పందం కుదిరిందని తానా అధ్యక్షుడు శృంగవరపు నిరంజన్ తెలిపారు. ఇప్పటికే ఎన్టీఆర్ స్మారక నాణేన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావటానికి indiagovtmint.in వెబ్‌సైట్ ఏర్పాటైందని, దీని ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇంటికే పంపుతామని మింట్ సీజీఎం నరసింహనాయుడు చెప్పారు. ఎన్టీఆర్ స్మారక నాణేనికి వచ్చిన డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని తానా సహకారంతో విదేశాల్లో ఉన్నవారందరికీ ఈ నాణేలు పంపిస్తామని మింట్ జాయింట్ డెరెక్టర్ గుండపునీడి శ్రీనివాస్ తెలిపారు. సమావేశంలో డాక్టర్ పెంటపాటి పుల్లారావు, టీడీపీ అండమాన్ నికోబార్ అధ్యక్షుడు మాధవనాయుడు, ఎన్టీఆర్ సెంటినరీ కమిటీ సభ్యులు దొప్పలపూడి రామ్మోహన్‌రావు, మధుసూదన్‌రాజు, భగీరథ, విక్రమ్ పూల, మండవ సతీశ్ పాల్గొన్నారు.



తనిఖీల్లో భాగంగా ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

# రాష్ట్రంలో 659 కోట్ల సొత్తు సీజ్

## నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న అధికారులు
## ఐదు రాష్ట్రాల్లో రూ.1,760 కోట్లు పట్టివేత
## తెలంగాణలోనే అత్యధికంగా స్వాధీనం

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న తనిఖీల్లో తెలంగాణలోనే అత్యధిక సొత్తు సీజ్ అవుతున్నది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.1,760 కోట్ల సొత్తును అధికారులు సీజ్ చేశారు. 2018 అసెంబ్లీ సాధారణ ఎన్నికల కంటే ఇది ఏడు రెట్లు అధికం కావడం గమనార్హం. గతంలో రూ.239 కోట్లు మాత్రమే సీజ్ చేశారు. సీజ్ చేసిన వాటిలో అత్యధికంగా తెలంగాణలోనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల అధికారులు, పోలీసులు, ఇతర శాఖల అధికారులు పారదర్శకంగా, నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఈ గణాంకాల ద్వారా మరోసారి రుజువైంది. అవకతవకలకు తావులేకుండా, స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరిగేందుకు పోలీసులు, ఎన్నికల అధికారులు పకడ్బందీ చర్యలుచేపట్టారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు, విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. పెద్దఎత్తున నగదు, నగలు, మద్యం, ఇతర వస్తువులు, ఓటర్లకు పంచేందుకు ఉద్దేశించిన వస్తువులను పెద్ద ఎత్తున సీజ్ చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలుపై నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ కంటే పెద్ద రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్ కంటే సీజ్‌లు ఇక్కడే అత్యధికం ఉన్నాయి. రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఇందులో కీలక భూమిక పోషిస్తున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ 228 మంది ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించింది. వీరు అన్ని నియోజకవర్గాల్లో పర్యవేక్షించడంతోపాటుగా ఐదు రాష్ట్రాల్లో 194 ఎన్నికల వ్యయ సెన్సిటివ్ నియోజకవర్గాలుగా గుర్తించారు. వీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఎన్నికల వ్యయంపై నిఘా పెట్టారు.

**ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు జరిగిన సీజ్‌లు**

| రాష్ట్రం | సీజ్ చేసిన మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|
| తెలంగాణ | 659.20 |
| రాజస్థాన్ | 650.70 |
| మధ్య ప్రదేశ్ | 323.70 |
| ఛత్తీస్‌గఢ్ | 76.90 |
| మిజోరాం | 49.60 |
| మొత్తం | 1,760 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | Tandur Rly station lodged complainant stating that the Telangana political Joint Action Committee, TRS, BJP and some other political parties have given call for Rail Roko from 15.10.11 to 17.10.11 and their leaders 1.K.Chandra shekar Rao and some other political leaders instigated and provoked the leaders, General public, employees business man, students and other to come on the Rly track and to stop the trains on the call i.e., on 16.10.11 at 10:30 hours they all came on the Rly track by forming un lawful assembly on the Rly track stopped the up BCN goods train from 11:05 hours to 11:15 hours near the outskirts of Khanjapur village K.Tarakarama Rao was shown as A-3 | | |
| | | | 4)FIR NO;91/2011 Police Station: Govt. Railway Police, Vikarabad (No Chargesheet filed/Not charged) | U/s.147,341, 447,188,109 R/w Sec.149 of IPC and Sec.147 of IR Act On 15.10.11 at 12:30hrs the complainant Sri G.T.Arsu, Dy.SS Tandur Rly Station lodged complaint stating that the Telangana political Joint action committee TRS and some other political parties and JAC have given call for Rail roko and their leaders and provoked the general public, employees, businessman, students and others to come on the RLY track and stop the trains on the call, instigation and provocation of the above leaders and accordingly forming Unlawful assembly on the RLY track | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | stopped the BCN goods train from 10:55 hours to 11:15 hours near the out skirts of Khajapur village K.Tarakarama Rao was shown as A-3 | | | |
| | | 5)FIR No: 81/ 2011 Police Station: CCS Hyderabad (No Charge sheet filed/ Not charged) | U/s.147,148, 382,149 IPC On 10.03.2011 at 19.50hrs received a written complaint from Sri N.Prasad yadav S/o N.Muthyalu Yadav age 26 years Occ: Journalist in 2-24 Channel in which he stated that while he was taking the visual of police vehicles which were burnt by Telangana agitators anticipated in the Million March Programme at tank bund, on seeing him the 2 agitators snatched his camera (Panasonic 3CCD, worth about Rs. 30,000) and thrown in Hussain sagar lake water. K.Tarakarama Rao shown as A-3 | | | |
| | | 6)FIR No:80/ 2011 Police Station: CCS Hyderabad (No Charge sheet filed/ Not charged) | U/s.147,148, 382,149 of IPC On 10.03.2011 at 19.40hrs received a written complaint from Sri D.Surya Prakash S/o Denial, aged 26 years Occ: Videographer in ETV-2, in which he stated that while he was taking the visual of Police vehicles Which were burnt by Telangana agitators participate in the Million March Programme at Tank Bund, on seeing him the agitators snatched his camera (Panasonic 3CCD) worth Rupees about 30,000/- and thrown in Hussain Sagar Lake water, K.Tarakarama | | | |